జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
19 బుధవారం, ఆగస్టు 2026 పేజీలు:15







**నర్వ ఆగస్టు 18 ప్రజా జ్యోతి**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని వెనుకబాటుతనానికి ఎవరైనా నారాయణపేట జిల్లా నర్వ మండల నికి నవోదయ పాఠశాలను మంజూరు చేయాలని బిజెపి పెద్దలను నేను కోరగా ఎంపీ అరుణమ్మ రాజకీయం చేసి ఆ పాఠశాలను నర్వ మండలానికి రాకుండా చేశారని తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ, క్రీడాలు, మంత్రి వాకిటి శ్రీహరి ఆరోపించారు, మంగళవారం నర్వ మండల కేంద్రంలో వ్యవసాయ పరపతి కేంద్రంలో రైతులకు ట్రాన్స్ఫర్ట్ చార్జీలను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు, ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు, రాష్ట్రంలోనే మాడల్ పిఎసిఎసిగా నర్వ వ్యవసాయ పరపతి కేంద్రాన్ని మారుస్తానని ఆయన అన్నారు, ప్రస్తుతం నర్వ పిఎసిఎస్ ఓదశలో అభివృద్ధి సాగుతూ రైతులకు అన్ని రంగాల్లో సేవలను అందించడం తుపాతు లాభాల బాటలో

మిగతా 02 లో

# ఫీజుల బోర్డు ఎక్కడ?

-ప్రభుత్వ నిబంధనలకు తూట్లు. రూ.3060 వేల వరకు ఫీజుల వసూళ్లు? - డీఈఓ,ఎంఈఓ ల పర్యవేక్షణపై తల్లిదండ్రుల ప్రశ్నలు - జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

## - ప్రైవేట్ పాఠశాలల దందాపై పర్యవేక్షణ ఏది?

**గద్వాల, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)**

జోగులాంబ గద్వాల జిల్లా,జిల్లా కేంద్రంలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో మరియు మండలలో ఐజా మండలంలో,ఎర్రవల్లి మండలంలో అలంపూర్ చౌరస్తాలో,వుండవెల్లి మండలంలో,వడ్డేపల్లి మండలం శాంతినగర్ లో,ఫీజుల వసూళ్లపై తల్లిదండ్రుల ఆందోళన రోజురోజుకూ పెరుగుతోంది.

మిగతా 15 లో



# నర్వకు నవోదయ పాఠశాల కావాలంటే రాజకీయమా ?

మొదటిపేజీ తరువాయి

మంగళవారం నర్వ మండల కేంద్రంలో వ్యవసాయ పరపతి కేంద్రంలో రైతులకు ట్రాన్స్ఫోర్ట్ చార్జీలను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు, ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు, రాష్ట్రంలోనే మాడల్ పిఏసిఏసిగా నర్వ వ్యవసాయ పరపతి కేంద్రాన్ని మారుస్తానని ఆయన అన్నారు, ప్రస్తుతం నర్వ పిఏసిఎస్ ఓడశలో అభివృద్ధి సాగుతూ రైతులకు అన్ని రంగాల్లో సేవలను అందించడం తుపాతు లాభాల బాటలో కొనసాగుతున్నందున పాలకవర్గాన్ని ఆయన ప్రశంసించారు, ఇదే విధంగా నర్వలో 4వేల మెట్రిక్ టన్నులు ధాన్యం నిలువ చేసే విధంగా రెండు గోదాములను నిర్మించేందుకు రెండు కోట్ల నిధులను మంజూరు చేశామన్నారు, 2008 కెల్లా మండలంలో నయా గ్రామాలలో జరుగుతున్న రోడ్ల పనులన్నీ పూర్తవుతాయని తెలిపారు, జంగారెడ్డి పల్లె ఉందే కోడు గ్రామాలకు ఎత్తి పోతల పథక నిర్మాణాన్ని కూడా పూర్తి చేస్తామని తెలిపారు, ఏది ఏమై అప్పటికి నర్వ మండలాన్ని అన్ని రంగాల్లో శశశ్యామలంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు, అంతకంటే ముందు గ్రామములో సర్పంచ్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్మించిన సీసీ రోడ్డు పనులను, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కాలువలను ప్రారంభించారు, తాను ఉన్నంతవరకు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు, పార్టీలకతీతంగా ఉంది గ్రామాలలో పనులు చేసుకుంటూ అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు, ఈ సందర్భంగా ఆ గ్రామాల రైతులకు నర్వస్ ద్వారా పంపిణీ చేయవలసిన 22 లక్షల 40 వేల రూపాయలను ఆయా గ్రామాల రైతులకు నగదుగా అందజేశారు, అంతకంటే ముందు 65 లక్షలతో నిర్మించిన అభివృద్ధి పనులను మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు, అనంతరం కేజీబీవీ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ చేశారు, ఈ సందర్భంగా విద్యార్థుల తో మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అన్ని విధాల విద్య సదుపాయాలు కల్పిస్తున్నది కాబట్టి బాగా చదివి తమ కలలను నెరవేర్చుకోవాలని సూచించారు మంత్రి గారికి ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా స్వాగతం పనికి ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో నర్వ సింగల్ విండో చైర్మన్ ఉపాధ్యక్షులు లక్ష్మణ, ఏవో అఖిలారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు తాసిల్దార్ మల్లారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య విసాగర్, ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, కాంగ్రెస్ జిల్లా పార్టీ నాయకులు నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, వివేకవర్ధన్ రెడ్డి, నర్వ ముండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శరణప్ప, గ్రామ సర్పంచ్ టి హనుమంత రెడ్డి, కేజీబీవీ ఉపాధ్యాయులు శిరీష , తదితరులు, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి, గడ్డం నరసింహులు గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

మొదటిపేజీ తరువాయి

# గట్టు ఎత్తిపోతల,గుడ్డెందొడ్డి రిజర్వాయర్ సామర్థ్యాల పెంపుపై సీఎంకు ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి కృతజ్ఞతలు

**గద్వాల ఆగస్టు 18(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

గట్టు ఎత్తిపోతల పథకం,గుడ్డెందొడ్డి రిజర్వాయర్ సామర్థ్యాల పెంపునకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,నియోజకవర్గ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఎం సి హెచ్ ఆర్ డిలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సీఎంను సన్మానించారు.గట్టు ఎత్తిపోతల పథకం సామర్థ్యాన్ని ప్రస్తుత 1.3 టీఎంసీల నుంచి 3 టీఎంసీలకు,గుడ్డెందొడ్డి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 1.9 టీఎంసీల నుంచి 15 టీఎంసీలకు పెంచేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,గద్వాల నియోజకవర్గ అభివృద్ధి బాధ్యతను తీసుకుని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.భవిష్యత్తులో గద్వాల నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు కేటాయించి రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచేలా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి భవిష్యత్తులో అండగా ఉండాలని నాయకులు, ప్రజలకు సూచించారు.ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ,గద్వాల నియోజకవర్గ రైతాంగం,ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో గద్వాల నియోజకవర్గానికి సంబంధించిన గట్టు ఎత్తిపోతల పథకం, గుడ్డెందొడ్డి రిజర్వాయర్ల సామర్థ్యాల పెంపునకు నిర్ణయం తీసుకోవడం సంతోషకరమన్నారు.ఈ నిర్ణయం రైతాంగానికి శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి దోహదపడుతుందని తెలిపారు.గద్వాల నియోజకవర్గంలోని రైతులకు రెండు పంటలకు,చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడంతో పాటు సుమారు రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం రైతాంగానికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు.భవిష్యత్తులో గద్వాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.గట్టు ఎత్తిపోతల,గుడ్డెందొడ్డి రిజర్వాయర్ల సామర్థ్యాల పెంపునకు నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రివర్గానికి గద్వాల నియోజకవర్గ ప్రజలు,రైతాంగం తరపున ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు,ప్రజాప్రతినిధులు,గద్వాల నియోజకవర్గ రైతులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సంఘాల ఆర్థిక బలోపేతమే లక్ష్యం

- మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్
- సోలార్ ప్లాంట్ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

**నాగర్ కర్నూల్ : 18 ఆగస్ట్ (ప్రజా జ్యోతి)**

మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేయన్న సోలార్ విద్యుత్ ప్లాంట్ స్థలాన్ని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ పరిశీలించారు.కొల్లాపూర్ నియోజకవర్గంలోని మహిళా సంఘాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేయడంతో పాటు,వారికి స్వయంఉపాధి అవకాశాలను పెంపొందించే లక్ష్యంతో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కొల్లాపూర్ మండలం మాచినేనిపల్లి గ్రామ శివారులో మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలాన్ని కలెక్టర్ అధికారులతో కలిసి గ్రామపరిధిలోని సర్వే నంబర్ 119లో ఉన్న సుమారు 8 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించిన ప్లాంట్ ఏర్పాటుకు స్థలం ఎంతవరకు అనుకూలంగా ఉంటుందనే అంశంపై అధి కారులతో చర్చించి సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలు,స్థల స్వరూపం, రహదారి సౌకర్యం,విద్యుత్ ప్రసారానికి ఉన్న అవకాశాలు తదితర అంశాలపై కలెక్టర్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని,ప్లాంట్ నిర్మాణానికిఅవసరమైన సాంకేతిక, ఆర్థిక అంశాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించాలని సూచించారు.మహిళా సంఘాల సభ్యులను ఆర్థిక స్వావలంబ న దిశగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వం అనేక కార్య క్రమాలు అమలు చేస్తోందని మహిళా సంఘాల ఆధ్వర్యంలో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా వారికి స్థిరమైన ఆదాయ వనరు సమకూరే అవకాశం ఉందని,అందుకు అనుకూలమైన ప్రభుత్వ స్థలాన్ని అన్ని అంశాలను పరిగణనలోకి





తీసుకుని ఎంపిక చేయాలని సాంప్రదాయ ఇంధన వనరులకు ప్రత్యామ్నాయంగా సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణ కు దోహదపడుతుందన్నారు.ప్రతిపాదిత సోలార్విద్యుత్ ప్లాంట్కు సంబంధించి సాంకేతికంగా,ఆర్థికంగా సాధ్యాసాధ్యాలను అంచనా వేసి సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని, సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో,స్థల ఎంపిక,మౌలిక సదుపాయాలు,విద్యుత్ ప్రసారం ఇతర అంశాలపై పూర్తివివరాలతో ప్రతిపాదన రూపొందించాలని మహిళలు వివిధ రంగాలలో ఆర్థికంగా అభివృద్ధి చెందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్,ఎంపీడీఓ,ఐకేపీ అధికారులు,సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు బీసీ సమాజ్ ఘన నివాళి

**మహబూబ్‌నగర్ ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా బీసీ సమాజ్, బీసీ జేఏసీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయం, మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో పద్మావతి కాలనీలోని గ్రీన్‌బెల్ట్ కాలనీ సమీపంలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సమాజ్, బీసీ జేఏసీ నాయకులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప వీరుడని, ప్రజల కోసం నిలబడిన ప్రజా నాయకుడని కొనియాడారు. సమాజంలో అణగారిన వర్గాలకు ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాట స్ఫూర్తిని అందించిన పాపన్న గౌడ్ ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడల శ్రీనివాస్ సాగర్, బీసీ జేఏసీ నాయకులు సారంగి లక్ష్మీకాంత్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, బంద్రవల్లి మాజీ సర్పంచ్ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్య సహాయ నిధి ఎల్ఓసి చెక్కు పంపిణీ

**నారాయణపేట జిల్లా మద్దూర్ మండల ప్రతినిధి ప్రజాజ్యోతి**

ఆగస్టు18:మద్దూర్ మండలంలోని ఖాజీపూర్ గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల హనుమంతు గారికి ఆరోగ్య సమస్య ఏర్పడటంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ. 1.50 లక్షల విలువైన ఎల్ ఓ సి మంజూరైంది.కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జి ఏనుముల తిరుపతి రెడ్డి గారి అండదండలతో, కాడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి మరియు మద్దూర్ మండల పిఎసిఎస్ చైర్మన్ గుళ్ళ నర్సిములు గారి సహకారంతో ఈ ఎల్ ఓ సి మంజూరైనట్లు తెలిపారు.మంజూరైన ఎల్ ఓ సి చెక్కును పిఎసిఎస్ చైర్మన్ గుళ్ళ నర్సిములు,ఖాజీపూర్ గ్రామ సర్పంచ్ యం.సాయప్ప లబ్ధిదారుడు పి.హనుమంతుకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, బి.శాంతుకుమార్,కానగడ్డ గోవిందు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జి.రఘు,సి శ్రీనివాస్, యండి.ఖాజా,సి.క్రిష్ణ,పి.కృష్ణ,కె.బీములు,తుంగవాట్ల లాలూ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ,ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని గ్రామ సర్పంచ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి ఖాజీపూర్ గ్రామ సర్పంచ్ మరియు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

## - జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్

**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 18(ప్రజా జ్యోతి)**

సామాజిక సమానత్వం,అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సాగించిన పోరాటాన్ని నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని, అన్యాయం, దోపిడీ,అసమానతలకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం సమా జానికి చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ అన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాప న్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ ముఖ్య అతిథిగా పాల్గొని పాపన్న గౌడ్ చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక హక్కులు, సమానత్వం కోసం పోరాడిన మహనీయుడని సమాజంలో నెలకొన్న అసమానతలు,దోపిడీ,అన్యాయాలకు వ్యతిరేకంగా ఆయనచేసిన పోరాటం నేటితరానికి స్ఫూ ర్తిదాయకమని,సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు,హక్కులు లభించేలా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు.బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు కృషి చేయాలన్నారు.సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కేవలం జయంతి వేడుకలకే పరిమితం చేయకుండా,ఆయన చూపిన సామాజిక సమానత్వం,సామాజిక



న్యాయం, ప్రజా సంక్షేమం వంటి విలువలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని,సమాజంలో వివక్షకు తావులేకుండా అన్ని వర్గాల ప్రజలు పరస్పర సహకారంతో ముందుకు సాగినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని వెనుకబడిన తరగతుల సంక్షేమం,విద్య,ఉపాధి,ఆర్థిక అభివృద్ధికి అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని,ప్రజల హక్కులు,సంక్షేమం,సామాజిక న్యాయం కోసం సర్వాయి పాపన్న గౌడ్ చేసిన కృషిని నేటితరానికి తెలియజేయా లని అధికారులను కోరారు.కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్,బిసి సంక్షేమ శాఖ సహాయ అధికారి శ్రీరాములు,జిల్లా అధికారులు,గౌడ కుల సంఘాల నాయకులు,ఇతర ప్రముఖులు పాల్గొని నివాళులర్పించారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే ఇక చర్యలు తప్పవు.. ట్రాఫిక్ పోలీసుల హెచ్చరిక

- నంబర్ ప్లేట్లు లేని, అధిక శబ్దంతో నడిచే వాహనాలపై ప్రత్యేక తనిఖీలు
- ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు: ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె. రాజేందర్ రెడ్డి

**మహబూబ్‌నగర్, ఆగస్టు 17 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

మహబూబ్‌నగర్ పట్టణంలో ట్రాఫిక్ నిబంధనల అమలుపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె. రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది మంగళవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో ముఖ్యంగా మైనర్ల డ్రైవింగ్, నంబర్ ప్లేట్లు లేని వాహనాలు, అధిక శబ్దంతో నడిపే వాహనాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలను గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మోటారు వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధించి, వాటిని ఆన్‌లైన్‌లో చెల్లించేలా చర్యలు చేపట్టారు. మైనర్లు వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలపై వారి తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనల ప్రాధాన్యత, మైనర్లకు వాహనాలు ఇవ్వడం వల్ల కలిగే ప్రమాదాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇవ్వడం, నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం, అధిక శబ్దంతో వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు, రోడ్డు భద్రతకు సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.




# బాలానగర్‌లో ట్రాఫిక్‌పై ప్రత్యేక నిఘా

-:పోలీస్ స్టేషన్ తనిఖీలో జిల్లా ఎస్పీ జానకి కీలక ఆదేశాలు

**మహబూబ్‌నగర్, ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

బాలానగర్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ దరావత్ జానకి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని పలు విభాగాలను పరిశీలించి, శాంతిభద్రతలు, నేర నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్ హెచ్ వో విధులు, కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసుల పురోగతి, ఫిర్యాదుల స్వీకరణ, రికార్డుల నిర్వహణ, బీట్ వ్యవస్థ, నేర నియంత్రణ చర్యలను ఎస్పీ సమీక్షించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరం స్వీకరించి, చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి44 తో పాటు బాలానగర్ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నిర్మాణ పనుల కారణంగా వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ఎప్పటికప్పుడు ట్రాఫిక్ పరిస్థితిని పర్యవేక్షించాలని, అవసరమైన ప్రాంతాల్లో పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి వాహనాలను క్రమబద్ధీకరించాలని ఆదేశించారు. పీక్ అవర్స్‌లో ట్రాఫిక్ రద్దీని ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు, ఫైర్ వాహనాలు వంటి అత్యవసర సేవల వాహనాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే మైనర్ల డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్, అధిక వేగం, తప్పుదారి ప్రయాణం, ఇతర ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేసుల దర్యాప్తులో నాణ్యత, వేగం పెంచి పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, కోర్టు కేసుల్లో సమర్థవంతమైన ఫాలోఅప్ కొనసాగించాలని ఎస్పీ సూచించారు. మహిళలు, పిల్లల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఎస్పీ జానకి అధికారులను ఆదేశించారు.




# పాలమూరు యూనివర్సిటీ ఖ్యాతిని ప్రపంచానికి చాటాలి

## - కొత్త ఆవిష్కరణలకు విద్యార్థులు శ్రీకారం చుట్టాలి : ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

పాలమూరు యూనివర్సిటీ ఖ్యాతిని ప్రపంచస్థాయికి తీసుకెళ్లేలా విద్యార్థులు ప్రతిభ కనబరచాలని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. పాలమూరు యూనివర్సిటీలో ఇంజనీరింగ్ రెండో బ్యాచ్ విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.పాలమూరు యూనివర్సిటీ స్థాపన వెనుక ఎంతోమంది కృషి, శ్రమ దాగి ఉందని ఆయన అన్నారు. వారి కృషికి విద్యార్థులు కృతజ్ఞతగా ఉన్నత స్థాయికి ఎదిగి యూనివర్సిటీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు తమ ప్రతిభ ఆధారంగా పాలమూరు యూనివర్సిటీలో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించే అవకాశం పొందుతున్నారని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, మెరుగైన సౌకర్యాలను యూనివర్సిటీలో అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పారు. ఇంజనీరింగ్ కళాశాల గత ఏడాది ప్రారంభమైనప్పటికీ




విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, సుమారు రూ.30 కోట్లతో నూతన భవనాన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. అత్యుత్తమ మౌలిక వసతులతో పాటు విద్యార్థులకు రవాణా సౌకర్యాలు కూడా కల్పిస్తున్నామని



తెలిపారు. విద్యార్థులు ఏ లక్ష్యంతో యూనివర్సిటీలో చేరారో ఆ లక్ష్యాన్ని సాధించే వరకు కష్టపడి పనిచేయాలని యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మార్కులు మాత్రమే ప్రతిభకు కొలమానం కాదని, ప్రపంచస్థాయిలో విజయాలు సాధించిన బిల్ గేట్స్ వంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని సృజనాత్మక ఆలోచనలతో ముందుకు సాగాలని అన్నారు. విద్యార్థులు కేవలం ఉద్యోగాల కోసం ప్రయత్నించకుండా, భవిష్యత్తులో ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. నూతన ఆలోచనలు, పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. పాలమూరు యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి మంచి వేదికగా నిలుస్తుందని ఆయన అన్నారు. విద్యార్థుల విజయానికి కుటుంబ సభ్యులు, స్నేహితులు, అధ్యాపకులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించి పాలమూరు యూనివర్సిటీతో పాటు మహబూబ్‌నగర్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధి అవకాశాలను విస్తృతం చేయాలి

**- వీబీజీ రామ్ జీ పథకం అమలును సమర్థవంతంగా చేపట్టాలి: అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**

**మహబూబ్‌నగర్, ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**
జిల్లాలో వికసిత్ భారత్‌గారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ) (వీబీజీ రామ్ జీ) పథకం అమలును సమర్థవంతంగా చేపట్టి, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను మరింత విస్తృతం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) సిబ్బందితో అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పథకం పనితీరు, అమలు తీరు, పురోగతి, గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న ఉపాధి పనులు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.పథకం ద్వారా అర్హులైన గ్రామీణ కుటుంబాలకు సకాలంలో ఉపాధి అవకాశాలు కల్పించేలా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. చేపట్టిన పనులను నాణ్యతా ప్రమాణాలతో పాటు నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి చేయాలని తెలిపారు. కూలీలకు సకాలంలో ఉపాధి కల్పించడంతో పాటు పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. పథకం అమలులో ఎదురవుతున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి వెంటనే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు దోహదపడే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. పథకం అమలులో అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా చర్యలు చేపట్టాలని మధుసూదన్ నాయక్ సూచించారు. సమీక్షా సమావేశంలో డీఆర్‌డీఓ నర్సింహులుతో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# గద్వాల ఆర్టీసీ బస్టాండ్‌లో పనిచేయని ఫ్యాన్లు -ఉక్కపోతతో ప్రయాణికుల అవస్థలు

**గద్వాల,ఆగస్టు 18(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యాలపై నిర్లక్ష్యం కనిపిస్తోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బస్టాండ్‌లో నిత్యం రద్దీగా ఉండే ప్రయాణికుల కూర్చునే ప్రాంతాల్లో ఫ్యాన్లు పనిచేయకపోవడంతో ఉక్కపోతలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. విచారణ కేంద్రంలో ఫ్యాన్ పనిచేస్తుండగా,ప్రయాణికులు కూర్చునే ప్రాంతాల్లో ఫ్యాన్లు పనిచేయకపోవడంపై పలువురు ప్రశ్నిస్తున్నారు. మండుతున్న వేడి, ఉక్కపోత కారణంగా చిన్నారులు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ప్రయాణికుల సమస్యలను గతంలోనూ పలుమార్లు సోషల్ మీడియా,వార్తా కథనాల ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం లభించలేదని వారు పేర్కొన్నారు.సమస్యను తాత్కాలికంగా పరిష్కరించకుండా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుని,పనిచేయని ఫ్యాన్లను వెంటనే మరమ్మతు చేయాలని కోరుతున్నారు.ప్రయాణికుల సౌకర్యాలకు ఆర్టీసీ అధికారులు ప్రాధాన్యం ఇవ్వాలని, ముఖ్యంగా ఉక్కపోత పరిస్థితుల్లో బస్టాండ్‌లో తగిన గాలి,తాగునీరు,కూర్చునే సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.గద్వాల డిపో మేనేజర్ వెంటనే స్పందించి పనిచేయని ఫ్యాన్లను పరిశీలించి మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.






# గురుకుల పాఠశాల,ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**నిర్ణీత గడువులోపు నిర్మాణ పనులను పూర్తి చేయాలి**

**నారాయణపేట జిల్లా మద్దూర్ మండల ప్రతినిధి ప్రజాజ్యోతి**

**ఆగస్టు18:**
మద్దూరు మండల కేంద్రంలోని చింతల్ దిన్నె మార్గంలో రూ.30 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ప్రియాంక మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా అకాడమిక్ బ్లాక్, డైనింగ్ హాల్, ప్రిన్సిపాల్ క్వార్టర్స్, టాయిలెట్ బ్లాక్ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గురుకుల పాఠశాలకు వచ్చే ప్రధాన రహదారి విస్తరణ పనులపై మున్సిపల్ కమిషనర్‌ను అడిగి తెలుసుకున్నారు.నిర్ణీత గడువు ప్రకారం నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. నిబంధనల ప్రకారం నవంబర్ నెలాఖరులోగా పనులు పూర్తి చేయాల్సి ఉందని, వచ్చే మార్చి నాటికి పాఠశాల నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని సూచించారు.అనంతరం మద్దూరు పట్టణ సమీపంలో ఐదు ఎకరాల విస్తీర్ణంలో రూ.6.10 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. గ్రౌండ్ ఫ్లోర్ స్లాబ్, టాయిలెట్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పరిశీలించి, సెకండ్ ఫ్లోర్ స్లాబ్, ప్రహరీ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. తరగతి గదుల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహేశ్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్,వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# బెక్కెం గ్రామంలో ఫారం ఫండ్ పనుల తనిఖీ

**చిన్నంబావి, ఆగస్టు 18, (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల పరిధిలోని బెక్కెం గ్రామంలో జలసిరి పథకం కింద చేపట్టిన ఫారం పాండ్ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.రైతు శివయ్య తన వ్యవసాయ భూముల్లో వర్షపు నీటిని.ఒడిసిపట్టేందుకు ప్రభుత్వం జలసిరి పథకం కింద ఫారం పాండ్ ల నిర్మాణాన్ని చేపట్టింది. దీని ద్వారా భూగర్భ జలాలు పెరగడంతో పాటు రైతులకు వేసవిలో సాగునీరు అందుబాటు లో ఉంటుంది. తనిఖీ సందర్భంగా ఫారం పాండ్ ల పరిమాణం, లోతు, గట్టు బలం, ఇన్ లెట్-అవుట్ లెట్ పనులను జిల్లా ప్రజాపాలన ప్రాజెక్టు మానిటరింగ్ ఆఫీసర్ పద్మజా రాణి,క్షుణ్ణంగా పరిశీలించారు. పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం వహించవద్దని, ప్రమాణాల ప్రకారం నాణ్యతగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అనంతరం పెద్దదగడ గ్రామ పంచాయతీలో అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. జీపీడీపీ యాక్షన్ ప్లాన్ రికార్డులను ప్రజాపాలన మానిటరింగ్ ఆఫీసర్ పద్మజా రాణి, సీఈవో యాదయ్య,డీఆర్‌డీఓ రామేశ్వర్‌రెడ్డి, డీపీఓ రఘునాథ్‌రెడ్డి పరిశీలించారు.ఈకార్యక్రమంలో జిల్లా ప్రత్యేక అధికారి రఘునాథ్‌రెడ్డి, ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్‌గౌడ్,ఎంపీవో రామస్వామి, ఏపీవో ధనుంజయరాజు, గ్రామ కార్యదర్శి గోపాల్‌రెడ్డి, టి.ఏ మేకల గోపాల్ యాదవ్, ఆపరేటర్ నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు, రామకృష్ణ,వారణాసి గౌడు కూలీలు తదితరులు పాల్గొన్నారు.





# పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించాలి

## - పెండింగ్ పనులను గడువులోగా పూర్తి చేయాలి : అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**మహబూబ్‌నగర్, ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత కల్పించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ నుంచి మండల విద్యాశాఖ అధికారులతో విద్యాశాఖకు సంబంధించిన వివిధ అంశాలపై వెబెక్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, ఉపాధ్యాయుల భాగస్వామ్యం, పాఠశాలల పరిశుభ్రత, వివిధ కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు.

**యూనిఫాంల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలి:**

జిల్లాలో విద్యార్థుల యూనిఫాంల కోసం 2,42,799 మీటర్ల వస్త్రం అందగా, అందులో 2,07,656.78 మీటర్ల వస్త్రానికి సంబంధించిన ప్రక్రియ పూర్తయిందని అధికారులు తెలిపారు. ఇంకా 35,142.22 మీటర్ల వస్త్రానికి సంబంధించిన ప్రక్రియ పెండింగ్‌లో ఉందని వెల్లడించారు. పెండింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

**లిప్రశస్త్ కార్యక్రమం పై దృష్టి పెట్టాలి :**

జిల్లాలో మొత్తం 9,033 మంది ఉపాధ్యాయులు ఉండగా, ఇప్పటివరకు 4,443 మంది ప్రశస్త్ కార్యక్రమాన్ని వీక్షించినట్లు అధికారులు తెలిపారు. ఇంకా 4,590 మంది ఉపాధ్యాయులు వీక్షించాల్సి ఉన్నందున నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.

**ఎస్ హెచ్ వి ఆర్ రేటింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి:**

స్వచ్ఛ ఏవం హరిత్ విద్యాలయ రేటింగ్ కింద జిల్లాలోని 1,194 పాఠశాలల్లో 589 పాఠశాలలు నమోదు కాగా, 388 పాఠశాలల్లో మూల్యాంకనం పూర్తయినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన పాఠశాలల్లో నమోదు, మూల్యాంకన ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.

**పాఠశాలల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత :**

జిల్లాలో 809 పాఠశాలల్లో పరిశుభ్రతపై సమీక్ష నిర్వహించగా, 412 పాఠశాలల్లో శుభ్రత పనులు పూర్తయినట్లు అధికారులు వెల్లడించారు. మిగిలిన పాఠశాలల్లోనూ పరిశుభ్రత పనులు వేగవంతం చేసి విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

**ఎఫ్ ఆర్ ఎస్ నమోదు పూర్తి చేయాలి:**

జిల్లాలోని 65,777 మంది విద్యార్థుల్లో 65,193 మంది ఎఫ్ ఆర్ ఎస్ లో నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. ఇంకా 584 మంది



విద్యార్థుల నమోదు పెండింగ్‌లో ఉందని వెల్లడించారు. మిగిలిన విద్యార్థుల నమోదు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

**ఎకో క్లబ్‌ల వివరాలు అప్‌లోడ్ చేయాలి:**

జిల్లాలోని 1,194 పాఠశాలలకు సంబంధించిన ఎకో క్లబ్‌ల వివరాలను సమీక్షించారు. ఇందులో 924 పాఠశాలల్లో ప్రక్రియ పూర్తికాగా, 270 పాఠశాలల్లో వివరాల అప్‌లోడ్ పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. పెండింగ్ వివరాలను వెంటనే అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. పాఠశాలలకు సంబంధించిన అన్ని పెండింగ్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంతో పాటు, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం, పరిశుభ్రత, అవసరమైన మౌలిక సదుపాయాలు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సూచించారు.

# ట్రాఫిక్ నిబంధనలు కఠినంగా అమలు చేయాలి

## - నల్లవెల్లి రోడ్డులో ప్రమాదకరంగా ద్విచక్ర వాహనాలు,ఆటోలు

## - జిల్లా కేంద్రంలో నామమాత్రంగా నిబంధనలు అమలు - రోడ్లపై విచ్చలవిడిగా వాహనాల పార్కింగ్ - ఇబ్బందులు పడుతున్న పట్టణ ప్రజలు - పట్టించుకోని అధికారులు

**నాగర్ కర్నూల్ : 18 ఆగస్ట్ (ప్రజా జ్యోతి)**




నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నల్లవెల్లి రోడ్డు,నాగనూల్ రోడ్డు,బస్టాండ్,ఎస్.బి.ఐ ప్రాంతాల్లో ఆటోలు,ద్విచక్ర వాహనాలు రోడ్డుపై అస్తవ్యస్తంగా నిలిపివేసి ప్రయాణికులను ఎక్కడపడితే అక్కడ దించడం,ఎక్కించుకోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డుపై ఆటోలు గుంపులుగా నిలబడటంతో వాహనదారులు,పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రద్దీ సమయంలో ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోందని ఆటోలకు ప్రత్యేక స్టాండ్ ఏర్పాటు చేసి,ట్రాఫిక్ నిబంధనలు కఠినంగా అమలు చేయాలని స్థానికులుఅధికారులను కోరుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి ప్రజల భద్రత దృష్ట్యా పట్టణంలోని ప్రధానరోడ్లలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి,ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వాహనాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మహబూబ్‌నగర్‌లో తొలి పునాది అక్షరాస్యతసంఖ్యా పరిజ్ఞాన కేంద్రం

**మహబూబ్‌నగర్ ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**




విద్యార్థుల్లో పునాది అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో రాష్ట్రంలోనే తొలి పునాది అక్షరాస్యతసంఖ్యా పరిజ్ఞాన (ఎఫ్ఎల్ఎన్) సెల్ఫీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సెల్ఫీ కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖాధికారి విజయకుమారి సందర్శించి సెల్ఫీ తీసుకున్నారు. పునాది అక్షరాస్యతసంఖ్యా పరిజ్ఞాన కార్యక్రమానికి తన మద్దతును ప్రకటించారు. ప్రతి విద్యార్థికి ప్రతిరోజూ నేర్చుకునే అవకాశాలను కల్పించడం ద్వారా చిన్నారులకు బలమైన విద్యా పునాదిని నిర్మించవచ్చని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పునాది అక్షరాస్యత సంఖ్యా పరిజ్ఞాన కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక సెల్ఫీ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో, మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేంద్రం రాష్ట్రంలోనే తొలి సెల్ఫీ కేంద్రంగా నిలిచిందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి విజయకుమారి మాట్లాడుతూ, ఆగస్టు 19, 20 తేదీల్లో నిర్వహించనున్న పాఠశాల సముదాయ సమావేశాల సందర్భంగా ప్రతి పాఠశాల సముదాయంలో సంబంధిత సముదాయ ప్రధానోపాధ్యాయులు తప్పనిసరిగా పునాది అక్షరాస్యతసంఖ్యా పరిజ్ఞాన సెల్ఫీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశాలకు హాజరయ్యే ఉపాధ్యాయులు సెల్ఫీ కేంద్రం వద్ద ఫొటోలు తీసుకుని కార్యక్రమం పట్ల తమ నిబద్ధతను చాటాలని కోరారు. "ప్రతి బిడ్డ ప్రతిరోజూ ప్రతి అవకాశం" అనే లక్ష్యంతో జిల్లాలో పునాది అక్షరాస్యతసంఖ్యా పరిజ్ఞాన కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా విద్యాశాఖ చర్యలు చేపడుతోంది.

# బహుజన బాహుబలి సర్వాయి పాపన్న.... నేడు జయంతి వేడుకలు

## మహమ్మదాబాద్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళి

**మహమ్మదాబాద్ ఆగష్టు 18(ప్రజా జ్యోతి )**

మహమ్మదాబాద్ గ్రామం లో సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు మహమ్మదాబాద్ గౌడ సంఘ సభ్యులు. పాపన్న విగ్రహ నిర్మాణం ఏర్పాటు కొరకు ఎస్ టి హాస్టల్ ముందు కొంత స్థలాన్ని కేటాయించాలని మంగళవారం గ్రామ పంచాయతీ సెక్రటరీ కి వినతి పత్రం అంద జేశారు. అనంతరం పలువురు గౌడన్నలు మాట్లాడుతూ సర్వాయి పాపన్న సామాన్య ప్రజల కోసం పోరాడిన వీరుడిగా ప్రత్యేక గుర్తిపు పొందారని పాపన్న గౌడ్ ఆశయాలను నేటి యువతకు స్పూర్తిగా తీసుకుని సమాజిభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఎం బాలరాజ్ గౌడ్ ఎన్ రాజు గౌడ్, ఎన్ రవి గౌడ్ చందు గౌడ్, రాములు గౌడ్, అంజనేయులు గౌడ్, రాములు, వేణు గౌడ్ కడేల సురేందర్ గౌడ్ వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# చలో హైదరాబాద్ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

**గండీడ్, (ప్రజాజ్యోతి):**

ఖాజ్రూజుఖ ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీ ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించనున్న చలో హైదరాబాద్ బహిరంగ సభను విజయవంతం చేయాలని గండీడ్ మండలంలోని ఉపాధ్యాయ సోదర సోదరీమణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను మంగళవారం గండీడ్ మండలం చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న బహిరంగ సభలో మండలంలోని ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు."ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా గళమెత్తినప్పుడే మన హక్కులు సాధించుకోగలం. ప్రతి ఉపాధ్యాయుడి భాగస్వామ్యమే చలో హైదరాబాద్ బహిరంగ సభ విజయానికి బలం" అని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణ దేవి, ఖాజ్రూజుఖ మండల ప్రధాన కార్యదర్శి దోమ లక్ష్మయ్య, ఖాఖుఖీ మండల ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, ఇబ్రహీంబాద్ కృష్ణారెడ్డి, కే. బాలయ్య, సావిత్రి, స్వాతి, బి. మల్లేష్, ఖాఖుఖీ మండల కోశాధికారి కె. వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులంతా ఏకతాటిపైకి వచ్చి చలో హైదరాబాద్ బహిరంగ సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.




# సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

**- మొగల్ సామ్రాజ్య విస్తరణ ఎదిరించి బహుజన రాజ్య స్థాపన కోసం పోరాడిన**

**- యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాల కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని**

**చిన్నంబావి ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రంలోని వాల్మీకి చౌరస్తా లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వారి ఆహ్వానం మేరకు వివిధ పార్టీల నాయకులు ప్రజా సంఘాలు నాయకులు పలువురు వక్తలు సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పాలాభిషేకం పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. సర్వాయి పాపన్న గౌడ్ ఒక వర్గానికి మాత్రమే పరిమితమైన నాయకుడు కాదని, సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల ఆత్మగౌరవం, ప్రజల హక్కుల కోసం పోరాడిన మహోన్నత యోధుడని అన్నారు. సామాన్య ప్రజలను ఏకం చేసి, అప్పటి సామాజిక ఆధిపత్యాలకు వ్యతిరేకంగా పోరాడి ప్రజల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసం నింపారని కొనియాడారు. పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని, ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, అణగారిన వర్గాలకు రాజ్యాధికారంలో సముచిత వాటా కల్పించాలనే లక్ష్యంతో ప్రజా పోరాటాలను కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. కుల, ఆర్థిక, సామాజిక వివక్షలకు తావులేని సమాజ నిర్మాణం కోసం కృషి చేయడమే సర్వాయి పాపన్న గౌడ్‌కు అందించే నిజమైన నివాళి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. విద్య, వైద్యం, ఉపాధి, గౌరవప్రదమైన జీవితం ప్రతి పేదవాడికి అందేలా పోరాడుతామని తెలిపారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆధిపత్యాలకు వ్యతిరేకంగా పోరాడితే,నేడు సామాజిక న్యాయం, సమానత్వం, బహుజన రాజ్యాధికారం కోసం పోరాడుతోందని అన్నారు. బహుజనుల హక్కుల కోసం చివరి వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అలాగే గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ పాపన్న గౌడ్ చరిత్ర, పోరాట స్ఫూర్తిని యువతకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన ఆశయాలను భావితరాలకు అందించేందుకు ప్రతి ఏటా జయంతి వేడుకలను మరింత ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య అదే చిన్నంబావి మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ బిజెపి మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, గంగేశ్వర్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ నరేందర్ గౌడ్, బాల గౌడు ప్రభంజన్ గౌడ్ జ్యోతి గౌడ్, బాలగౌడ్, సాక్షి భాను, నరేందర్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, మహాదేవగౌడ్ ఉత్తరన్న గౌడ్ నరేందర్ గౌడ్ మాసన్న గౌడ్ సుధాకర్ గౌడ్ బిజెపి నాయకులు సాయి ప్రణీత్ గౌడ్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళులు అర్పించారు.







# ప్రణాళికతో చదివితే ఉత్తమ ఫలితాలు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

- చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి
- అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా చర్యలు
- ఇంకుడు గుంతలు,నీటి కుంటల నిర్మాణాన్ని ప్రోత్సహించాలి

**గద్వాల ఆగస్టు 18 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకమైనదని,ప్రణాళికాబద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.మంగళవారం మల్దకల్ మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు.గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది పాఠశాలలో టాపర్ల సంఖ్య పెరగాలని,వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులు కష్టపడి చదవాలని సూచించారు.విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరుకావాలని,గైర్హాజరు కావడం వల్ల ఆయా సబ్జెక్టుల్లోని పాఠ్యాంశాలను కోల్పోయే అవకాశం ఉంటుందని తెలిపారు.చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు.విద్యార్థులు ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవాలని,పాఠ్యాంశాలను తరచూ పునఃశ్చరణ చేసుకోవడం ద్వారా ఎక్కువ కాలం గుర్తుంచుకోగలరని కలెక్టర్ సూచించారు.అనంతరం ఎఫ్ఏ-1ప్రోగ్రెస్‌ను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

## పాఠశాల వంటగదిని పరిశీలించిన కలెక్టర్

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన,రుచికరమైన భోజనం అందించాలని ఆదేశించారు.వండిన ఆహార పదార్థాలను పరిశీలించి,విద్యార్థులకు తప్పనిసరిగా గుడ్లు అందించాలని సూచించారు.పాఠశాల పూర్వ విద్యార్థుల సహకారంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్

అనంతరం మల్దకల్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. ప్రభుత్వం అర్హులైన వారికి కొత్తగా పెన్షన్లు మంజూరు చేస్తున్న నేపథ్యంలో వచ్చిన దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ చేయూత పెన్షన్ పొందేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని,అందిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీల వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్.చేపట్టిన పనుల పురోగతిపై ఆరా తీశారు.జలసిరి కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతలు,నీటి కుంటల నిర్మాణాలను పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు.వ్యక్తిగత,సామూహిక మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని,గ్రామంలో చేపడుతున్న అన్ని అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.గ్రామపంచాయతీ స్థలాల్లో ఎవరైనా అనధికారికంగా డబ్బాలు ఏర్పాటు చేస్తే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అనుమతులు





పొందిన వారు నిర్ణీత అద్దెలను సక్రమంగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని,తద్వారా గ్రామపంచాయతీకి ఆదాయ వనరులు పెరుగుతాయని తెలిపారు.గ్రామంలో పనిచేస్తున్న మల్టీపర్పస్ కార్మికుల వివరాలను తెలుసుకుని వారికి సకాలంలో జీతాలు చెల్లించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్,పంచాయతీ కార్యదర్శి అర్జున్,ఉపాధ్యాయులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా

కార్యకర్తల ఘన సన్మానం.. ప్రభుత్వ ఆసుపత్రి, మినీ గురుకుల హాస్టల్‌లో అరటిపండ్ల పంపిణీ

**గండీడ్, (ప్రజాజ్యోతి):**



గండీడ్ మండల బీజేపీ అధ్యక్షుడు కె. విజయ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కమిటీ సభ్యులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం విజయ్ కుమార్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని గండీడ్ ప్రభుత్వ ఆసుపత్రి మరియు మినీ గురుకుల హాస్టల్‌లో అరటిపండ్లను పంపిణీ చేశారు. జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం పట్ల పలువురు అభినందించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ “ప్రజా సేవే లక్ష్యంగా జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయం. కార్యకర్తల ఐక్యత, ప్రజల ఆశీస్సులతో విజయ్ కుమార్ రెడ్డి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలి” అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు, బూత్ అధ్యక్షులు, బీజేపీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో భక్తిశ్రద్ధలతో నాగులచవితి వేడుకలు

- ఆంజనేయస్వామికి ఘనంగా ఊరేగింపు

**గద్వాల ఆగస్టు18(ప్రజా జ్యోతి ప్రతినిధి):**



నాగులచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి గ్రామంలో వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి వారిని తిప్ప/గట్టు ప్రాంతానికి భక్తిపూర్వకంగా ఊరేగింపుగా తీసుకెళ్లారు.భజన బృందం,బ్యాండు మేళం,డోల్ల నడుమ భక్తులు భజనలు చేస్తూ ఎద్దుల బండిపై స్వామివారిని ఊరేగించారు.దీంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మి నరసింహ,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,యువకులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని,సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని స్వామివారిని ప్రార్థించినట్లు సర్పంచ్ శిరీష తెలిపారు.భక్తి,సంప్రదాయం,గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఈ వేడుకలను గ్రామస్థులు ఉత్సాహంగా నిర్వహించారు.

# నల్లకుంట శివాలయ పునఃప్రతిష్ఠకు జిల్లా అధికారులకు ఆహ్వానం

**గద్వాల ఆగస్టు 1(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

నల్లకుంట శివాలయం పునర్నిర్మాణం, పునఃప్రతిష్ఠ కార్యక్రమానికి జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ను నల్లకుంట శివాలయం కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించారు. అదేవిధంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసులు ను కూడా కార్యక్రమానికి ఆహ్వానించారు.ఈ మేరకు అదనపు ఎస్పీకి ఆహ్వాన పత్రిక అందజేసి,ఎస్పీని కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానించారు.గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకిరాములును సైతం శివాలయ పునర్నిర్మాణ ప్రారంభోత్సవం,పునఃప్రతిష్ఠ కార్యక్రమానికి ఆహ్వానించారు.ఈ సందర్భంగా నల్లకుంట శివాలయం కమిటీ చైర్మన్,కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్, ఉపాధ్యక్షులు గుమ్మడం గోపాల్ తదితరులు పాల్గొని జిల్లా అధికారులకు ఆహ్వాన పత్రికలు అందజేశారు.



# "ప్రజా సేవలో" గ్రామ సర్పంచ్..... స్వయంగా మధ్యాహ్న భోజనం వడ్డింపు

**పలువురికి ఆదర్శం గా నిలుస్తున్న చౌదర్పల్లి సర్పంచ్ అనూష సతీష్ రెడ్డి**

**మహమ్మదాబాద్ ఆగష్టు 18(ప్రజా జ్యోతి )**

మహమ్మదాబాద్ మండలం లోని చౌదర్పల్లి గ్రామ సర్పంచ్ ప్రతి రోజు ప్రభుత్వ పాఠశాల లోని ఉదయం పూట అల్పాహారం కాకుండా ప్రభుత్వం అందించే మధ్యాహ్న భోజనానికి అదనంగా పౌష్టికహారం అందిస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఈ రోజు కూడా అల్పాహారం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మంగళ వారం తో రెండవ రోజని ఈ కార్యక్రమం ఇలా నే కొనసాగిస్తామని చాలా తృప్తి నిస్తోందని సంతోషం వ్యక్తం చేశారు. త్వరలో త్రాగు నీరు ఏర్పాటు కోసం ఫిల్టర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందానికి పలు సూచనలు చేశారు.మారు మూల గ్రామ మైన చౌదర్పల్లి గ్రామం లో చదివే విద్యార్థులను మంచి ఉద్యావంతులుగా తయారు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ తో పాటు గ్రామ నాయకులు, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు



# రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**- సిఐటియు జిల్లా నాయకులు బండపల్లి శివరాములు**

**వంగూర్ ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి)**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలంలోని మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను అమలు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు బండపల్లి శివరాములు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఆయన మంగళవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన దీక్షలో భాగంగా వంగూరు మండల కేంద్రంలో ని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన దీక్షలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు .అనంతరం శివరాములు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్మికులు చేపట్టిన సమ్మె శిబిరాల వద్దకు వచ్చే మేము అధికారంలోకి వస్తే పర్మినెంట్ చేస్తాం ,కనీస వేతనాలు అమలు చేస్తామని,భద్రత కల్పిస్తాం అని ఎన్నో హామీలను ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల గురించి ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామాలలో పారిశుద్ధ పనులు చేసి గ్రామాలను శుభ్రం చేస్తూ అనేక రకాలు గా సేవలు అందిస్తు చాలీచాలని జీతాలతో కుటుంబాలు పోషించుకోలేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ నెలకు9 వేలరూపాయలతో కుటుంబంలో ఎలా పోషించుకుంటారని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో కార్మికులకు ఇచ్చిన హామీలను సమస్యలను పరిష్కరించాలని ,మండల జిల్లా రాష్ట్రస్థాయి అధికారులకు, ఎమ్మెల్యేలకు, ఎన్నోసార్లు ధర్నాలు,వినతి పత్రాలు అందజేసిన ప్రభుత్వా నికి చిత్తశుద్ధి లేదని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని,రెండవ పిఆర్సిగా గుర్తించాలనిఉద్యోగ భద్రత కల్పించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, ప్రమాద బీమా 10 లక్షలు ఇవ్వాలని, జీవో నెంబర్ 51 ని సవరించాలని ,కార్మికుడు మరణిస్తే వారి కుటుంబంలో ఒకరికి అవకాశం కల్పించాలని, ప్రతినెల 1వ తేదీన వేతనాలు కార్మికుల అకౌంట్లో జమ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు బండపల్లి రామస్వామి,తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు రాఘవేందర్, ఉపాధ్యక్షులు అజీమ్, కార్యదర్శి జనార్ధన్,సహాయ కార్యదర్శులు లక్ష్మణ్ సల్వాది, లింగమయ్యమండల నాయకులు,బాల నారాయణ, కృష్ణయ్య, కాంతమ్మ, రామస్వామి, లింగమయ్య, అంకమ్మ, లక్ష్మమ్మ,పర్వతాలు, వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# పోరాటాల ద్వారా సోషలిజం సాధిస్తాం

## - రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాల్ నర్సింహా

**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 18 - ప్రజా జ్యోతి**

కరీంనగర్ పట్టణంలో సెప్టెంబర్ 7,8 తేదీల్లో జరిగే ఏఐటియుసి తెలంగాణ రాష్ట్ర 4వ,మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ అన్నారు.మంగళవారం జరిగిన కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న బాల్ నర్సింహా మాట్లాడుతూ కార్మిక అభిమానులు సానుభూతిపరులు నాగర్ కర్నూల్ జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.1886 లో అమెరికాలోని చికగోలో 8 గంటల పని,8 గంటల విశ్రాంతి,8 గం:ల వినోదానికై సాగిన పోరాటాలు ఉద్యమాల ద్వారా చరిత్రాత్మకమైన సమ్మె 18 గంటల పనిని రద్దుచేసి,8 గంటల పని దినాన్ని మే 1న,సమ్మెపై దాడు లు,దౌర్జన్యాలు చేసారని,ఎంతో మంది కార్మిక నాయకుల పోరాటాలలో అమరులు కాగా వేలాదిగా కార్మికులు రక్త తర్పణ చేశారని వారి ఫలితంగా 8 గంటల పని దినాలు అమలై,ప్రపంచ కార్మికులకు పోరాట తత్వాన్ని రగిల్చి కార్మికుల పోరాటాలతో, ఉద్యమాలతో కార్మిక రక్తంతో తడిచిన ఎర్రజెండా యావత్తు ప్రపంచంలో రెపరెపలాడుతూ పోరాడ తత్వాన్ని గుండెల నిండా నింపుకున్న ఎర్రజెండా నీడలో ఏర్పాటైన కార్మిక రాజ్యాలు లోకానికి మార్గదర్శకత్వం వహిస్తున్నాయని అన్నారు.మారేడు శివశంకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్య తిరేక విధానాలలో భాగంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లను తెచ్చి కార్పొరేట్లకు మేలు చేస్తుందని, దేశ కార్మిక రంగం బి.ఎం.ఎస్ మినహా ఇతర అన్ని కార్మిక సంఘాల ఐక్యంగా పోరాటాలు చేస్తుందని 4 లేబర్ కోడ్ లను రద్దు చేసి,29 కార్మిక చట్టాలను పునరుద్ధావించాలని 28 సార్లు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలు చేసినా కేంద్ర ప్రభుత్వం దున్నపోతుపై వర్షం పడ్డట్లు వ్యవ హరిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి మాడుగుల నరసింహ, బండి లక్ష్మీపతి,ఉప ప్రధాన కార్యదర్శి తుమ్మల శివుడు,ఏఐటీయూసీ,ఉపాధ్యక్షులు,చిన్నపాగ శ్రీనివాసులు,శేఖర్,మధు,యాదయ్య,తిరుపత మ్మ,కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.





# సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళి

## వెన్నచేడ్‌లో సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు

**ప్రజాజ్యోతి :**

గండీడ్ మండలం పరిధిలోని వెన్నచేడ్ గ్రామంలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ గ్రామ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ ధైర్యసాహసాలకు, సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటానికి చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. సాధారణ కుటుంబంలో జన్మించిన పాపన్న గౌడ్ ప్రజలను ఏకం చేసి అన్యాయానికి, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వీరుడని కొనియాడారు. బహుజనుల ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమాజంలోని బలహీన వర్గాలకు అండగా నిలిచి, ప్రజల హక్కుల కోసం పోరాడిన సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని వారు సూచించారు. ఆయన చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య, ఉప సర్పంచ్ రవికాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్, గౌడ సంఘం నాయకులు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ధ్యానం.. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాట

**చిన్నంబావి, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)**

విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు ధ్యానం ఎంతో దోహదపడుతుందని పిరమిడ్ మాస్టర్ జ్ఞానేశ్వరి అన్నారు. చిన్నంబావి మండలం అయ్యవారిపల్లి పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులకు ధ్యానం, శాకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జ్ఞానేశ్వరి మాట్లాడుతూ.. ధ్యానం అంటే శ్వాసపై ధ్యాస పెట్టడమేనని తెలిపారు. ప్రతిరోజూ ధ్యానం చేయడం వల్ల మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని చెప్పారు. పరీక్షల భయం తగ్గడంతో పాటు సోమరితనం, అల్లరి చేష్టలు తగ్గి విద్యపై ఆసక్తి పెరుగుతుందన్నారు. విద్యార్థులు ప్రార్థనా సమయంలో 5 నుంచి 10 నిమిషాలు ధ్యానం చేయాలని సూచించారు.శాకాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంతో పాటు మెదడు చురుకుగా పనిచేస్తుందని తెలిపారు. ఉదయం నిద్రలేచిన తర్వాత, రాత్రి నిద్రకు ముందు వయస్సుకు అనుగుణంగా నిర్ణీత సమయం ధ్యానం చేయాలని సూచించారు. ధ్యానం శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు పెద్దమారు పిరమిడ్ మాస్టర్లు స్వప్న, లక్ష్మీకళ శెట్టి, ఎల్.అశోక్‌రెడ్డి, ఎల్.దిలీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

## - ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 18 - ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణ గారిన వర్గాల హక్కులకోసం పోరాడిన గొప్ప వీరుడు,ప్రజా నాయకుడని సమాజంలో సమానత్వం,ఆత్మగౌరవానికి ఆయనచేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.ప్రజల హక్కులుసామాజిక న్యాయం కోసం పాపన్న గౌడ్ చూపిన ధైర్యసాహసాలు చిరస్మరణీయమని,ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.





## 11వ,వార్డులో ముమ్మరంగా పారిశుధ్య పనులు

నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 18-ప్రజా జ్యోతి

నాగర్‌కర్నూల్ పట్టణంలోని 11వ,వార్డులో పారిశుధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కౌన్సిలర్ ఆసిఫా బేగం చొరవతో వార్డులోని వీధుల్లో,నివాస ప్రాంతాల్లో చెత్త కుప్పలు తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లి పరిసరాలతో పాటు కాలనీలోని ఇరుకు వీధులు,మురుగు కాల్వల వద్ద అంటువ్యాధులు మరియు దోమలు ప్రబలకుండా ముందుస్తు చర్యలు చేపట్టి అధికారులతో సమన్వయం చేసుకుంటూ,స్వయంగా దగ్గరుండి పారిశుధ్య పనుల్ని పర్యవేక్షించారు.






## పొలంలో విషాదం.. మోటార్ ఆన్ చేస్తుండగా కరెంట్ షాక్‌తో రైతు మృతి

మల్దకల్ ఆగష్టు 18 (ప్రజా జ్యోతి):



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రానికి చెందిన కుమ్మరి తిమ్మప్ప (43) విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు.వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తిమ్మప్ప మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో పొలంలో ఉన్న విద్యుత్ మోటార్‌ను ఆన్ చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌కు గురయ్యాడు.తీవ్ర విద్యుత్ షాక్‌కు గురైన తిమ్మప్ప మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడికి ముగ్గురు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు.తిమ్మప్ప మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించగా,గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.ప్రభుత్వ పరంగా తిమ్మప్ప కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు

## పొలంలో విషాదం.. మోటార్ ఆన్ చేస్తుండగా కరెంట్ షాక్‌తో రైతు మృతి

మల్దకల్ ఆగష్టు 18 (ప్రజా జ్యోతి):

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రానికి చెందిన కుమ్మరి తిమ్మప్ప (43) విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు.వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తిమ్మప్ప మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో పొలంలో ఉన్న విద్యుత్ మోటార్‌ను ఆన్ చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌కు గురయ్యాడు. తీవ్ర విద్యుత్ షాక్‌కు గురైన తిమ్మప్ప మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడికి ముగ్గురు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు.తిమ్మప్ప మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించగా,గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.ప్రభుత్వ పరంగా తిమ్మప్ప కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు





# పనులను వేగవంతం చేయాలి: కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్, ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**
జిల్లాలో వి.బి.జి. రామ్‌జీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన ఫార్మ్ పాండ్లు, సోక్ పిట్లు, బోర్ల రీచార్జ్ పనులతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, మొక్కలు నాటే కార్యక్రమాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు. వి.బి.జి. రామ్‌జీ పనులకు సంబంధించి రాబోయే వారం రోజుల్లో నిర్దేశిత పనిదినాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో పనులను నిత్యం పర్యవేక్షించాలని, ప్రతిరోజూ మస్టర్ రోల్ నమోదు చేసి, లేబర్ రిపోర్టును అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు.

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి:**
జిల్లాలో మంజూరైన అన్ని ఇందిరమ్మ ఇళ్లను వెంటనే గ్రౌండింగ్ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటికే గ్రౌండింగ్ అయిన ఇళ్ల నిర్మాణ పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఏఈలు, డీఈలను ఆదేశించారు.ఇప్పటివరకు గ్రౌండింగ్ కాని ఇళ్లను గుర్తించి, అర్హులైన వారికి ఇళ్లు కేటాయించేందుకు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఇందిరమ్మ కమిటీలు, స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ప్రక్రియను వేగవంతం చేయాలని, జిల్లాలో 100 శాతం ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొత్త పింఛన్ల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలను ఆదేశించారు.

**మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి:**
జిల్లాలో మొక్కలు నాటే కార్యక్రమం ఆశించిన స్థాయిలో ముందుకు సాగకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్దేశించిన లక్ష్యంలో సగం కూడా పూర్తికాకపోవడాన్ని ప్రస్తావిస్తూ ముందుగా పిట్టింగ్ పనులను పూర్తి చేసి, వర్షాలు కురిసిన వెంటనే మొక్కలు నాటే కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలని ఆదేశించారు.

**జీపీడీపీ పై ప్రత్యేక దృష్టి:**




గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ)పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సెంట్రల్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం మానిటరింగ్ అధికారి కృష్ణన్ సూచించారు. జీపీడీపీ రూపకల్పనకు అవసరమైన డేటాను ముందుగానే సేకరించి, ఖచ్చితమైన సమాచారంతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. వివిధ లైన్ డిపార్ట్‌మెంట్లు పంచాయతీ కార్యదర్శులకు అవసరమైన సమాచారాన్ని అందించాలని, డేటా ఖచ్చితత్వానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నిర్దేశిత గడువులోగా ప్రక్రియ పూర్తయ్యేలా పంచాయతీ కార్యదర్శులను ఇప్పటి నుంచే సన్నద్ధం చేయాలని అన్నారు. జీపీడీపీ ఆధారంగా ఉన్నతస్థాయిలో తదుపరి సమీక్షలు నిర్వహించనున్నందున ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని సూచించారు.

**ఫార్మ్ పాండ్ల పనితీరు మెరుగుపడాలి:**
ఇంటిగ్రేటెడ్ ఫార్మ్ పాండ్ల కార్యక్రమంలో జిల్లాలో పనితీరు ఆశించిన స్థాయిలో లేదని కృష్ణన్ పేర్కొన్నారు. కారణాలు, సాకులు చెప్పడం వల్ల ప్రయోజనం లేదని, తదుపరి సమీక్షల్లో వాస్తవ పనితీరును మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామని స్పష్టం చేశారు.త్వరలో సంబంధిత స్పెషల్ చీఫ్ సెక్రటరీ సమీక్ష సమావేశం నిర్వహించనున్నందున జిల్లాలో పనితీరు మెరుగుపడేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో చేపట్టిన పనులకు అనుగుణంగానే మస్టర్ రోల్ రియలైజేషన్ ఉండేలా చూడాలని అన్నారు. ఇంటిగ్రేటెడ్ ఫార్మ్ పాండ్‌ను కేవలం పాండ్ నిర్మాణానికే పరిమితం చేయకుండా, అవసరమైన కిచెన్ షెడ్, ఇతర అనుబంధ సదుపాయాలతో సమగ్రంగా అభివృద్ధి చేసి మంచి నమూనాగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి మండలంలో నిర్దేశించిన లక్ష్యాలను క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా పరిశీలించి, అదనపు లక్ష్యాలను సాధించే అవకాశాలను గుర్తించాలని తెలిపారు. పాండ్ నిర్మాణానికి భౌతిక అనుకూలత, నీటి లభ్యత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలించాలని, అనుకూలత లేని పనులను తొలగించి వాస్తవంగా సాధ్యమయ్యే పనులను మాత్రమే ఎంపిక చేసుకోవాలని కృష్ణన్ సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, డీఆర్‌డీఓ నరసింహులు, గృహ నిర్మాణ శాఖ పీడీ ఉపేందర్ రెడ్డి, ఎంపీడీవోలు, ఎంపీవోలు, టీఏలు, డీఈలు, ఏఈలు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

---

# కళ్యాణ లక్ష్మిపై బీఆర్ఎస్ ధర్నా.. రాజకీయ రగడ

## - పథకం ఆపేశారని ఆధారం చూపండి కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు జంగా బీచుపల్లి యాదవ్



**చిన్నంబావి ఆగస్టు 18 (ప్రజాజ్యోతి )**
కళ్యాణ లక్ష్మి పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందంటూ బీఆర్ఎస్ నాయకులు చిన్నంబావి చౌరస్తాలో నిర్వహించిన ధర్నాపై రాజకీయ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పథకాన్ని ప్రభుత్వం రద్దు చేసిందంటూ బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదారి పట్టించే ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగా బీచుపల్లి యాదవ్ ఆరోపించారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని రాజకీయ అంశంగా మార్చడం సరికాదని ఆయన అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనం అందేలా ప్రభుత్వంతో కలిసి పనిచేయాల్సిన బాధ్యత అన్ని రాజకీయ పార్టీలపై ఉందన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న సమయంలో పేదల సమస్యలను పట్టించుకోని బీఆర్ఎస్ నాయకులకు ఇప్పుడు కళ్యాణ లక్ష్మి పథకం గుర్తుకు రావడం రాజకీయ ప్రయోజనాల కోసమేనని బీచుపల్లి యాదవ్. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్లో ఉన్న బిల్లులు, పథకాల పరిస్థితి పై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత బీఆర్ఎస్ నాయకులపైనే ఉందన్నారు. ఆధారం ఎక్కడ? "కళ్యాణ లక్ష్మి పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆపేసిందని చెబుతున్న బీఆర్ఎస్ నాయకులు అందుకు ఆధారం చూపాలి. ఏ జీఓ ద్వారా పథకాన్ని రద్దు చేశారో వెల్లడించాలి. ఆధారం లేకుండా ఆరోపణలు చేస్తూ పేదల పేరుతో రాజకీయాలు చేయడం సరికాదు" అని జంగా బీచుపల్లి యాదవ్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. చిన్నంబావి మండల ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని, రాజకీయ డ్రామాలకు స్వస్తి పలికి నిజమైన ప్రజా సమస్యలపై పోరాడాలని బీఆర్ఎస్ నాయకులకు సూచించారు.

# రాజ్యాధికారంలో బీసీలకు జనాభా ప్రాతిపదికన వాటా దక్కాలి

## సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ప్రభుత్వాలు అమలు చేయాలి: మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్ నగర్ ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

బహుజన వీరుడు, చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఆవిష్కరించిన సందర్భంగా మాజీ మంత్రులు విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్, రాజేశం గౌడ్, మండలి మాజీ ఛైర్మన్ స్వామి గౌడ్, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్‌తో పాటు వివిధ గౌడ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజన నాయకుడిగా, ఆసియా ఖండంలో తొలి చక్రవర్తిగా చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు. సామాన్యుడు సైతం రాజు కావచ్చని నిరూపించిన గొప్ప వ్యక్తి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌ను గుర్తించి ఆయన జయంతి, వర్ధంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించారని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ప్రస్తుతం ట్యాంక్‌బండ్‌పై పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణకు కారణం కూడా గతంలో కేటాయించిన స్థలానికి కొనసాగింపుగా ప్రస్తుత ప్రభుత్వం చర్యలు చేపట్టడమేనని అన్నారు.
సర్వాయి పాపన్న గౌడ్ కోటకు మరమ్మతులు చేయించడంతో పాటు ఐదు ఎకరాల స్థలాన్ని ఆత్మగౌరవ భవనానికి కేటాయించి, దానికి సర్దార్ సర్వాయి పాపన్న భవనంగా పేరు పెట్టినట్లు తెలిపారు.

**కులవృత్తుల పరిరక్షణే పాపన్న లక్ష్యం:**

కులవృత్తులను కాపాడటమే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రధాన లక్ష్యమని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రాజ్యాధికారంలో అన్ని వర్గాలకు సముచిత భాగస్వామ్యం ఉండాలని ఆనాడే పాపన్న గౌడ్ ప్రశ్నించారని తెలిపారు. రాజ్యాధికారంలో సరైన వాటా లభించినప్పుడే నిజమైన ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడుతుందని, అందువల్ల ప్రభుత్వాలు బీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేందుకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు.

**42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి:**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల హామీని అమలు చేయాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని అన్నారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరును పెట్టాలన్న హామీని కూడా అమలు చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా జనాభా ప్రాతిపదికన చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనగణనలో కులగణన చేపట్టడంతో పాటు ఓబీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి తగిన నిధులు కేటాయించాలని కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని బహుజన వర్గాలకు రాజ్యాధికారంలో సముచిత భాగస్వామ్యం కల్పించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.

---

# పెద్దాపూర్ లో ఘనంగా బోనాల పండుగ

**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 18 - ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో మంగళవారం బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు.గ్రామంలోని మహిళలు ఇంటింటి నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చి డప్పు వాయిద్యాలు ఆటపాటలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,గ్రామ పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సామాజిక న్యాయం, సమానత్వం కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం చిరస్మరణీయం

## - జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను.

**నారాయణపేట ప్రతినిధి ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)**







సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాజిక న్యాయం, సమానత్వం కోసం చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని నారాయణపేట జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను అన్నారు.మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లో జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శప్రాయమన్నారు.సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు, గౌరవం కల్పించే దిశగా ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాపన్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.డీ సీ రాజేందర్ గౌడ్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, సూపరింటెండెంట్ అఖిల ప్రసన్న, గౌడ సంఘం నాయకులు సతీష్ గౌడ్, రఘురామయ్య, వెంకటేష్, గుర్నాథ్, కలాల్ ఆనంద్ గౌడ్, సర్పంచి శేఖర్ గౌడ్, ఉట్కూర్ మండలానికి చెందిన గౌడ సంఘం నాయకులు, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధికారులు,ఉద్యోగులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# పామ్ తోటల్లో అంతర పంటలతో అదనపు ఆదాయం:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్






## - ఆయిల్‌పామ్‌తో రైతులకు అధిక ఆదాయం

## - నానో యూరియా వినియోగంపై అవగాహన పెంచాలి

**మల్దకల్ ఆగస్టు 18(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

యూరియాను అధికంగా వినియోగించడం వల్ల వ్యవసాయ భూములు సారాన్ని కోల్పోయే అవకాశం ఉందని,రైతులు నానో యూరియాను ఎక్కువగా వినియోగించేలా అవగాహన కల్పించి,దాని విక్రయాలను పెంచాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.మంగళవారం మల్దకల్ మండల కేంద్రంలోని మన గ్రోమోర్,రైతు అగ్రో ట్రేడర్స్ దుకాణాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వివిధ రకాల విత్తనాలు,ఎరువుల విక్రయాలు,ధరల వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.స్టాక్ రిజిస్టర్లతో పాటు పురుగుమందుల నిల్వలను పరిశీలించారు.రైతులు నానో యూరియాను వినియోగించేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.వర్షపాతం తక్కువగా ఉండే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలైన కూరగాయలు తదితర పంటలను సాగు చేసేలా ప్రోత్సహించాలని సూచించారు.పురుగుమందులు,విత్తనాలు,ఎరువుల దుకాణాలను నిబంధనల ప్రకారం నిర్వహించాలని వ్యాపారులకు స్పష్టం చేశారు.

### పామ్ సాగుతో అదనపు ఆదాయం

అంతకుముందు మల్దకల్ మండలంలోని అమరవాయి,పెద్దొడ్డి గ్రామాల్లో రైతుల వ్యవసాయ క్షేత్రాలను కలెక్టర్ సందర్శించారు.అధికారులతో కలిసి ఆయిల్‌పామ్ మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఆయిల్‌పామ్ తోటల్లో అంతర పంటలుగా ఆరుతడి పంటలను సాగు చేసుకోవడం ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందవచ్చన్నారు.జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం పెరిగేలా అధికారులు రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.ప్రస్తుతం మార్కెట్‌లో ఆయిల్‌పామ్ పంటకు మంచి డిమాండ్ ఉన్నందున రైతులకు మెరుగైన ఆదాయం లభించే అవకాశం ఉందన్నారు.అనంతరం సమీపంలోని నీటి కుంట,డ్రిప్ ఇరిగేషన్ యూనిట్‌ను పరిశీలించారు.ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, ఉద్యానవన శాఖ అధికారి రాజ్‌కుమార్,రాజశేఖర్,ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ అధికారులు కరుణశ్రీ,మంజునాథ్,అమరవాయి సర్పంచ్ కృష్ణారెడ్డి,ఉపసర్పంచ్ రంగన్న,ఇతర అధికారులు,రైతులు పాల్గొన్నారు.

# మహిళ హత్య కేసును చేదించిన పోలీసులు

## - అప్పు అడిగిన మహిళను హతమార్చిన వ్యక్తి -డిఎస్పి బుర్రి శ్రీనివాస్

**నాగర్ కర్నూల్: ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మహిళ హత్య కేసును పోలీసులు ఛేదించారు.సంఘటనపై మంగళవారం నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి బుర్రి శ్రీనివాస్ వివరాలను వెల్లడించారు.తెలకపల్లి మండలం రాకొండ గ్రామానికి చెందిన నాగి బంగారమ్మ(43) హత్యకు గురైనట్లు డి.ఎస్.పి బుర్రి శ్రీనివాస్ తెలిపారు.ఈ కేసులో తాడురు గ్రామానికి చెందిన ఎన్నుపోతుల భీమయ్య (38)ను నిందితుడిగా గుర్తించినట్లు పేర్కొన్నారు.గత నాలుగేళ్లుగా బంగారమ్మతో భీమయ్యకు పరిచయం ఉన్నట్లు పోలీసులు విచారణలో వెల్లడైందని,బంగారమ్మ తన పొలాన్ని విక్రయించిన సమయంలో భీమయ్య కొంత నగదు అప్పుగా తీసుకున్నాడని అప్పుగా తీసుకున్న డబ్బును తిరిగి ఇవ్వాలని బంగారమ్మ కొంతకాలంగా భీమయ్యను అదిగిందని డబ్బులు తిరిగి ఇవ్వకుండా బంగారమ్మను హత్య చేయాల ని భీమయ్య పథకం వేసాడని,ఆగస్టు 15న,డబ్బుల విషయమై మాట్లాడేందుకు బంగారమ్మను తన పొలం వద్దకు రావాలని భీమయ్య పిలిచాడని మధ్యాహ్నం పొలం వద్దకు వెళ్లిన బంగారం అమ్మతో డబ్బులు విషయంలో గొడవ జరిగిందని సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో బొలెరో వాహనంతో బంగారమ్మను ఢీ కొట్టి ఆమెపై నుంచి రెండు సార్లు వాహనం నడపడంతో గాయపడ్డ బంగారమ్మ అక్కడికక్కడే మృతి చెందిందన్నారు. దర్యాప్తులో భాగంగా నిన్నితుడు భీమయ్యను ఈ రోజు (18 న) సుమారు 12 గంటలసమయంలో అరెస్టు చేసినట్లు డిఎస్పి తెలిపారు.నిందితుడి నుంచి టీఎస్ 31 టిఏ 488 నంబర్ గల బొలెరో వాహనం,వివో వై 39 మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామని,రెండు బస్ టికెట్లు,ఆధార్ కార్డు చేతినిసంచి స్వాధీనం చేసుకున్నామని అన్నారు. దర్యాప్తులో కీలకంగా వ్యవహరించిన డిఎస్పీతో పాటు నాగర్కర్నూల్ సిఐ అశోక రెడ్డి,తాడూరు ఎస్సై రాములు,కానిస్టేబుల్ రమేష్,ఇతర పోలీస్ సిబ్బందిని ఎస్పీ సంగ్రామ్ సింగ్ అభినందించారు.



మొదటిపేజీ తరువాయి

# ఫీజుల బోర్డు ఎక్కడ? ప్రైవేట్ పాఠశాలల దందాపై పర్యవేక్షణ ఏది?

## -ప్రభుత్వ నిబంధనలకు తూట్లు.రూ.3060 వేల వరకు ఫీజుల వసూళ్లు?

## -డీఈఓ,ఎంఈఓ ల పర్యవేక్షణపై తల్లిదండ్రుల ప్రశ్నలు

## -జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

గద్వాల, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):

జోగులాంబ గద్వాల జిల్లా,జిల్లా కేంద్రంలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో మరియు మండలలో ఐజా మండలంలో,ఎర్రవల్లి మండలంలో అలంపూర్ చౌరస్తాలో,వుండవెల్లి మండలంలో,వడ్డేపల్లి మండలం శాంతినగర్ లో,ఫీజుల వసూళ్లపై తల్లిదండ్రుల ఆందోళన రోజురోజుకూ పెరుగుతోంది.ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఫీజుల వివరాలను స్పష్టంగా ప్రదర్శించకుండా, విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా నర్సరీ నుంచి కె 30వేలు వసూలు ఇంకా పై  తరగతులకు పిల్లల నుంచి సైతం రూ.40 వేల నుంచి రూ.60 వేల వరకు వివిధ పేర్లతో ఫీజులు వసూలు చేస్తున్నారని పలువురు తల్లిదండ్రులు వాపోతున్నారు. పాఠశాలలో ఏ తరగతికి ఎంత ఫీజు, ఏయే ఇతర ఛార్జీలు ఉన్నాయో స్పష్టంగా తెలియజేసే ఫీజు వివరాల బోర్డు ఏర్పాటుచేయకపోవడంపై తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.ఫీజు ఎంత అన్నది ముందుగానే పారదర్శకంగా తెలియజేయాల్సిన పరిస్థితిలో,పాఠశాల యాజమాన్యాలు చెప్పిన మొత్తాన్నే చెల్లించాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?ప్రైవేట్ పాఠశాలల నిర్వహణ,ఫీజు నిర్మాణం తదితర అంశాలపై జిల్లా స్థాయిలో విద్యాశాఖ అధికారులు పర్యవేక్షించాల్సి ఉంటుంది.ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ మార్గదర్శకాల ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో శాఖా నిబంధనలు, ఫీజు నిర్మాణం,మౌలిక వసతులు తదితర అంశాలను డీఈవో, పర్యవేక్షించాల్సిన బాధ్యత ఉంది.అయితే జిల్లాలోని కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల వసూళ్లపై తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదులు వస్తున్నప్పటికీ డీఈవో, ఎంఈఓ స్థాయిలో తనిఖీలు జరుగుతున్నాయా? నిబంధనలు పాటిస్తున్నారా లేదా అన్నదిపరిశీలిస్తున్నారాఅనేప్రశ్నలుతలెత్తుతున్నాయి.ఫీజుల భారంతో తల్లిదండ్రులు సతమతంవిద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పిస్తున్న తల్లిదండ్రులకు ఫీజుల భారం మాత్రం ఆర్థికంగా ఇబ్బందులు కలిగిస్తోంది.ట్యూషన్ ఫీజుతో పాటు ఇతర రకాల ఛార్జీలు కూడా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రతి విద్యాసంస్థలో ఫీజుల వివరాలు, రసీదులు,ఇతర వసూళ్లపై అధికారులు సమగ్రంగా తనిఖీ చేయాలనితల్లిదండ్రులు కోరుతున్నారు.“కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు వివరాల బోర్డులు ఏర్పాటు చేశారా? తల్లిదండ్రులకు రసీదులు ఇస్తున్నారా? ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పాటిస్తున్నారా?అనే అంశాలపై ప్రత్యేక తనిఖీలునిర్వహించాలనివిద్యార్థులతల్లిదండ్రులు ““జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నారు.నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సంబంధిత విద్యాసంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,ఫీజుల పేరుతో తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపకుండా చూడాలని వారు డిమాండ్ చేస్తున్నారు.“విద్య వ్యాపారం కాదు పిల్లలభవిష్యత్తు.ఫీజుల వసూళ్లలో పారదర్శకత తప్పనిసరి.అధికారులు ఇకనైనా క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసి తల్లిదండ్రులకు న్యాయం చేయాలి అని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

